'నష్ట పరిహారం ఇవ్వాలని తీర్పు'

టేకులపల్లి, సెప్టెంబర్ 27: కేవోసీ-2 కింద భూములు కోల్పోయిన ఆదివాసీ గిరిజనులకు భూమినే నష్ట పరిహారంగా ఆరు వారాల్లో ఇవ్వాలని హైకోర్టు శుక్రవారం తీర్పునిచ్చిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్ తెలిపారు. టేకులపల్లిలో శుక్రవారం ఓ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవోసీ-2 పిట్ 2,3 భూనిర్వాసితులు.. తమకు నష్ట పరిహారంగా భూమినే ఇవ్వాలంటూ 2016లో హైకోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. నిర్వాసితులకు అనుకూలంగా హైకోర్టు తీర్పు వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. భూనిర్వాసితుల తరపున న్యాయ పోరాటానికి సహకరించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రానికి, మాజీ ఎంపీ మిడియం బాబురావుకు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్‌కు భూనిర్వాసితుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

మాడ వీధుల విస్తరణకు భూసేకరణ

భద్రాచలం, సెప్టెంబరు 27: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ మాడ వీధులను విస్తరించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం భూమిని సేకరించేందుకు దేవాదాయ శాఖ కమిషనర్ శైలజాఅయ్యర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి(ఈవో) రమాదేవి శుక్రవారం ఓ ప్రకటనలో ఈ విషయం తెలిపారు. భద్రాచలం ఆలయ పరిసరాల్లో రెండు వైపులా ఇళ్లు, చిరు వ్యాపారుల దుకాణాలు ఉన్నాయని పేర్కొన్నారు. వీరికి ఎకరన్నర స్థలంలో నివాస సదుపాయం కల్పించేందుకు రూ.60.20 కోట్లు కేటాయించినట్లుగా నోటిఫికేషన్‌లో ఉందని పేర్కొన్నారు.

కొత్తగూడెం ఎడ్యుకేషన్: మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్, భద్రాచలం: నివాళులర్పిస్తున్న ఐటీడీఏ పీవో రాహుల్, ఇల్లెందురూరల్: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పినపాక: ఎంపీడీవో కార్యాలయంలో..

దుమ్ముగూడెం: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్..

మహోన్నతుడు లక్ష్మణ్ బాపూజీ

స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలో, ఘనంగా నిర్వహించారు. తొలుత బాపూజీ విగ్రహాలకు, చిత్రపటాలకు కలెక్టరేట్‌లలో కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో పీవో రాహు ల్, సింగరేణి సంస్థలో ఏరియా జీఎంలు, నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, నైతిక విలువలతో కూడిన పూరిపూర్ణ జీవితం గడిపిన మహోన్నతుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ విశిష్ట గౌరవం దక్కించుకున్నారని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

- నమస్తే నెట్‌వర్క్

మణుగూరు టౌన్: బీఆర్ఎస్ కార్యాలయంలో నాయకులు..

పాల్వంచ: కేటీపీఎస్‌లో నివాళులర్పిస్తున్న ఎస్ఈలు; రామవరం: సింగరేణి కార్యాలయంలో.., కొత్తగూడెం సింగరేణి: నివాళులర్పిస్తున్న ఎస్‌డీఎం సుభాని, పాల్వంచ రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో

సారపాక: ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది.., టేకులపల్లి: తహసీల్దార్ నాగభవాని.. అన్నపురెడ్డిపల్లి: రెవెన్యూ సిబ్బంది ఇల్లెందు రూరల్: ఏరియా జీఎం జాన్ ఆనంద్..

ఇన్ఫార్మర్ నెపంతో గ్రామస్తుడి హత్య

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 26: ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు.. పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో ఓ గ్రామస్తుడిని హత్య చేసిన ఘటన సుక్మా జిల్లాలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా బెజ్జీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భండాకర్‌పదార్ గ్రామానికి చెందిన సోయం పాండు(50)ని మావోయిస్టులు బుధవారం రాత్రి అపహరించుకెళ్లారు. అనంతరం అతడిని పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనను ఏఎస్పీ ఆకాశ్ రావు గరిపుంజే ధ్రువీకరించారు. మావోయిస్టులు పాల్పడిన ఈ దుశ్చర్యపై చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే భద్రతా దళాలు పరిసరి అడవుల్లో విస్తృతంగా గాలింపులు చేపడుతున్నారని తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

కడియాల రాజు (ఫైల్)

ఆళ్ళపల్లి, సెప్టెంబర్ 27: వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదైంది. ఎస్సై రతీష్ తెలిపిన వివరాలు.. మండలంలోని మర్కోడు గ్రామస్తురాలు కడియాల లలిత భర్త కడియాల రాజు (మంగళి), మర్కోడు బస్టాండ్ సెంటర్‌లో కటింగ్ పాపు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 24న ఉదయం కటింగ్ షాపునకు వెళ్లిన అతు మధ్యాహ్నం భోజనానికి రాలేదు. ఆమె తన భర్తకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ ఉంది. షాపు వద్దకు వెళితే కనిపించలేదు. అన్నిచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ దొరకలేదు. దీంతో ఆమె పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసింది. రాజు అదృశ్యమైనట్లుగా ఎస్సై రతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

బెల్లం, పటిక పట్టివేత

అశ్వారావుపేట, సెప్టెంబర్ 27: అక్రమంగా తరలిస్తున్న బెల్లం, పటికను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం తాయివాయి గ్రామస్తుడు మాణికల సురేష్, బొలేరో వాహనంలో బెల్లం, పటికను కుక్కునూరు మండలానికి తరలిస్తున్నాడు. స్థానిక సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం తనిఖీ చేస్తున్న ఎస్సై రాజశేఖర్‌కు ఈ బొలేరో వాహనంలో బెల్లం, పటిక కనిపించింది. రూ.1.50 లక్షల విలువైన 2,916 కేజీల బెల్లం, 20 కేజీల పటికను స్వాధీనపర్చుకున్నారు. వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితుడు సురేష్‌పై కేసు నమోదైంది. ఎక్సైజ్ ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

గుట్కాలు పట్టివేత

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 27 : కిరాణాషాపుల్లోనే కాకుండా చేతి సంచుల్లో గుట్కాలు అమ్మే వ్యక్తిని పాల్వంచరూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. మండలంలోని సీతానగర్ కాలనీ వద్ద ఓ వ్యక్తి చేతిలో సంచి పట్టుకుని అనుమానాస్పదంగా సంచరిస్తూ రూరల్ ఎస్సై సుధాకర్ దృష్టిలో పడ్డాడు. సంచిని తనిఖీ చేయగా అందులో రూ. 1822 వివిధరకాల గుట్కాలు లభించాయి. వాటిని స్వాధీనం చేసుకుని, నిందితుడు ఉదారపు రామశాంతయ్యను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పినపాకలో చోరీ

పినపాక, సెప్టెంబర్ 27: పినపాకలోని ఓ ఇంట్లో గురువారం రాత్రి చోరీ జరిగింది. ఆ ఇంటి యజమాని తెలిపిన వివరాలు.. ఈ కుటుంబం ఐదు రోజుల కిందట హైదరాబాద్‌లోని తమ కూతురు ఇంటికి వెళ్లి, శుక్రవారం మధ్యాహ్నం తిరిగొచ్చింది. ఇంటి తాళంతోపాటు లోపల బీరువా తాళం కూడా పగులగొట్టి ఉండడాన్ని గమనించారు. బీరువాలో దాచిన రూ.7వేలు కనిపించలేదు. యజమాని ఫిర్యాదుతో ఆ ఇంటిని ఎస్సై రాజ్‌కుమార్ పరిశీలించారు.

పేకాట స్థావరంపై దాడి

సారపాక, సెప్టెంబర్ 27: పేకాట స్థావరంపై పోలీసులు శుక్రవారం రాత్రి దాడి చేశారు. మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్సై రాజేష్, టాస్క్‌ఫోర్స్ ఎస్సై జలకం ప్రవీణ్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం రాత్రి దాడి చేశారు. పదిమందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వారి నుంచి రూ.1.72లక్షలు, 11 సెల్‌ఫోన్లు, ఒక కారు, ద్విచక్రవాహనం ఒకటి స్వాధీనపర్చుకున్నట్లు తెలిసింది.

పర్యాటక కేంద్రంగా కనిగిరి గుట్టలు

చంద్రుగొండ, సెప్టెంబర్ 27: మండలంలోని బెండాలపాడు గ్రామ శివారులోగల కనిగిరి(కనకగిరి) గుట్టలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చెప్పారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బెండాలపాడు గ్రామం నుంచి కనిగిరి గుట్టల పైకి శుక్రవారం ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. కాకతీయుల కాలం నాటి కట్టడాలను పరిరక్షించడంతో పాటు, ఈ గుట్టలపై ఉన్న వన్య ప్రాణులను సంరక్షించడం అందరి బాధ్యతని అన్నారు. అటవీశాఖ రేంజర్ ఎల్లయ్య, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపీడీవో అశోక్, కొత్తగూడెం రామచంద్ర కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

చుంచుపల్లిలో ర్యాలీ

చుంచుపల్లి, సెప్టెంబర్ 27: అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వృద్ధుల సంక్షేమశాఖ, వరప్రసాద్, నరేశ్ ఆధ్వర్యంలో జరిగిన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చుంచుపల్లిలో ర్యాలీ నిర్వహించారు. పోస్టాఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్, వివిధ ఆర్గనైజేషన్‌తో ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షుడు కొల్లు కొండల్‌రావు, సురేశ్‌కుమార్, పాండురంగారావు, శివరామకృష్ణ, బత్తుల కృష్ణయ్య, ధర్మారావు, మైనేని నాగేశ్వరరావు, మోహన్‌లాల్, కేశవరావు, కామేశ్వరరావు, జోసెఫ్, రాజేంద్రప్రసాద్, గురుమూర్తి, కేశవర్ధన్, నసీరుల్లా, అంజనానందం, తోట సమ్మయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 27 : ప్రజాపాలనలో సంక్షేమం అందరికీ సమానంగా ఉండాలని, అర్హత కలిగిన వారందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం శాఖ బస్తీల మహాసభను కొత్తగూడెం ఆఫీస్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూక్యా రమేష్, వీరన్న, నందిపాటి రమేశ్, రమేశ్‌బాబు, జనార్దన్‌రెడ్డి, నరసింహారావు, ఇందిరా, పద్మ, రజిత, సలీం, రసూల్, వేణు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ వేణుగోపాల్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 27 : అక్టోబర్ 3 నుంచి 9 వరకు జరిగే ఓపెన్ పదో తరగతి, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 3 నుంచి 9వ తేదీ వరకు థియరీ పరీక్షలు, 16 నుంచి 23 వరకు ప్రాక్టికల్ పరీక్షలు, పదో తరగతిలో 596, ఇంటర్ 631 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఆయా మండలాల్లో పరీక్షా కేంద్రాలను తహసీల్దార్లు విధిగా పర్యవేక్షించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫ్లయింగ్‌స్క్వాడ్, సిట్టింగ్‌స్క్వాడ్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షాకేంద్రాల్లో తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు ఉదయం 9 నుంచి 12:30 వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు జరుగుతాయన్నారు. సమావేశంలో డీఈవో వెంకటేశ్వరాచారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బాగా చదవాలి.. ఉన్నత స్థాయికి ఎదగాలి

ల్యాప్‌టాప్ అందిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, సెప్టెంబర్ 27: విద్యార్థులంతా ఏకాగ్రతతో బాగా చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఐటీడీఏ పీవో రాహుల్ ఆకాంక్షించారు. ఆయన శుకరవారం తన చాంబర్‌లో, కామేపల్లి మండలం గోపాలపురం తండాకు చెందిన భూక్యా సునీల్‌కుమార్‌కు ల్యాప్‌టాప్ అందించారు. సునీల్‌కుమార్, రామవరంలో 6 నుంచి 10వ తరగతి వరకు చదివాడు. 10వ తరగతిలో 10 జీపీఏ సాధించాడు. గురుకులం కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. గేట్ ప్రవేశ పరీక్షలో 8,300 ర్యాంక్ సాధించి, భోపాల్‌లోని ఐఐటీ (ఈసీఈ)లో చేరాడు. ప్రస్తుతం రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఇతడు శుక్రవారం, ఐటీడీఏ అసిస్టెంట్ పీవో డేవిడ్‌రాజు ద్వారా పీవో రాహుల్‌ను కలిశారు. ఆయనను పీవో అభినందించి, ల్యాప్‌టాప్ అందజేశారు. ఉన్నత చదువులు చదివి మంచి పేరు తేవాలని, ఐటీడీఏ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని ఆయనకు పీవో హామీ ఇచ్చారు. ఐటీడీఏ పరిపాలనాధికారి రాంబాబు, విద్యార్థి తల్లి లలిత పాల్గొన్నారు.

వెంకటేశ్వర థియేటర్‌లో ఫర్నిచర్ ధ్వంసం

'దేవర' ఆలస్యమైందని అభిమానుల ఆగ్రహం

సినిమా థియేటర్‌లో ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన అభిమానులు

పాల్వంచ, సెప్టెంబర్ 27: జూనియర్ ఎన్‌టీఆర్ నటించిన 'దేవర' సినిమా ప్రదర్శన మొదటిరోజు ఆలస్యంకావడంతో అభిమానులు పాల్వంచలోని వెంకటేశ్వర థియేటర్‌లో ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. వివరాల్లోకెళ్తే.. శుక్రవారం ఉదయం 5:30 గంటలకు వేయాల్సిన బెనిఫిట్ షోలో సాంకేతిక సమస్యలు రావడంతో గంటకుపైగా ఆలస్యమైంది. దీంతో అభిమానులు ఆగ్రహంతో థియేటర్‌లోని అద్దాలతోపాటు కనిపించిన ప్రతి వస్తువును ధ్వంసం చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని అభిమానులకు నచ్చజెప్పి థియేటర్‌లో కూర్చోబెట్టారు. దాదాపు రూ.5 లక్షల నష్టం జరిగిందని థియేటర్ యాజమాన్యం పేర్కొంది. వీరంగం సృష్టించిన కొందరిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంఈవో కృష్ణయ్య బాధ్యతల స్వీకరణ

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 27 : మండల విద్యాశాఖ అధికారిగా కృష్ణయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు.

విద్యార్థులకు పర్యాటక ప్రాంతాలపై అవగాహన కల్పించాలి

కొత్తగూడెం: జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : విద్యార్థులకు పర్యాటక ప్రాంతాలపై అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యత తెలియజేయాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. మంచి పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని క్రీడా సంఘాల అసోసియేషన్ సెక్రటరీలు, క్రీడాకారులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో గెలుపొందిన యువ కళాకారులను చంద్రుగొండ మండలం బెండాలపాడు అటవీప్రాంతం కనకగిరి గుట్టల విహారయాత్ర సందర్భంగా శుక్రవారం ఐడీవోసీ కార్యాలయం నుంచి జెండా ఊపి బస్సులో వంద మందిని పంపించారు. చంద్రుగొండ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన కనకగిరి గుట్టల ప్రదేశాలను సందర్శించారు. వారివెంట జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి, జిల్లా ప్లానింగ్ అధికారి సంజీవరావు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ వనజ, పూర్ణచందర్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

కొత్తడూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 27 : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఎస్సీ పోస్ట్ మెట్రిక్ బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వి ద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం, తాగునీరు అందించాలని వార్డెన్ సునీతకు సూచించారు. కలెక్టర్ వెంట షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారి అనసూయ, సూపరింటెండెంట్ హనుమంతరావు, జూనియర్ అసిస్టెంట్ పార్వతి పాల్గొన్నారు.

బస్టాండ్ ఆవరణలో శ్రమదానం

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 27: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో స్థానికులు శుక్రవారం పంచాయతీ కార్మికులతో కలిసి శ్రమదానం చేశారు. పిచ్చి మొక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈవో కె.శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెంలో..

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 27: మండలంలోని నర్సాపురం సూదిరెడ్డి ఆదిలక్ష్మమ్మ నాగిరెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛతాహీ సేవా సదస్సు జరిగింది. ఐటీసీ వావ్ సంస్థ ప్రతినిధి వెంకట్, హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సారపాకలో..

సారపాక, సెప్టెంబర్ 27: స్థానిక పంచాయతీ కార్మికులకు శుక్రవారం క్రీడాపోటీలను ఈవో కందిమహేష్ ఆధ్వర్యంలో వాష్ స్వచ్ఛంద సంస్థ, ఐజీడీ సంస్థ కలిసి నిర్వహించాయి. విజేతలకు బహుమతులను ఎంపీడీవో జమలారెడ్డి, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు ప్రదానం చేశారు.

సోలార్ కార్మికుల ధర్నా

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 27: తమ వేతనాన్ని వెంటనే చెల్లించాలన్న డిమాండుతో ఇల్లెందులోని సోలార్ పవర్ ప్లాంట్ ఎదుట తొలగింపు కార్మికులు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు తాళ్లూరి కృష్ణ మాట్లాడుతూ.. 35 మంది జేకే 5 ఓసీ నిర్వాసితులను ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా యాజమాన్యం నియమించిందని, ఎనిమిది నెలల తర్వాత తొలగించిందని చెప్పారు. ఒక నెల జీతం చెల్లించలేదన్నారు. వేతనం చెల్లించే వరకు ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

లోప పోషణ నివారణకు చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో అంగన్‌వాడీల ద్వారా లోపపోషణ నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో డీఎంహెచ్‌వో, మహిళా శిశు సంక్షేమశాఖ సిబ్బందికి ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాఖ సమన్వయంతో క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలు అందించాలని, గర్భిణులు, పిల్లల ఎత్తు, బరువులు ప్రతినెలా మొదటివారంలో తూచి వారి ఆరోగ్యస్థితిని ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా సంక్షేమాధికారి వేల్పుల విజేత, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 27 : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా 'వేస్ట్‌తో ఆర్ట్' పోటీ లు నిర్వహించాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చుట్టుపక్కల కనిపించే అనేక రకమైన వ్యర్థ పదార్థాలతో ఉపయోగపడే కళాత్మకమైన వస్తువులను తయారుచేసి జిల్లాస్థాయిలో ప్రదర్శన చేసే విధంగా పోటీలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. వేస్ట్‌తో ఆర్ట్ అనే అంశంపై కళాత్మకమైన వస్తువులను హెచ్ఎంల సమక్షంలో తయారుచేసి ఆ వస్తువుతో అక్టోబర్ 1వ తేదీన కలెక్టరేట్‌లో హాజరుకావాలన్నారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీ య, తృతీయ బహుమతులతోపాటు సర్టిఫికెట్లను అందజేస్తామన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ వివరాలను ఈ నెల 28వ తేదీ ఉదయం 11గంటలలోపు ప్రధానోపాధ్యాయుల ద్వారా కలెక్టరేట్‌లో అందజేయాలని పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికుల కృషి మరువలేనిది

భద్రాచలం, సెప్టెంబర్ 27: భద్రాచలంలో పరిశుభ్రత విషయంలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషి మరువలేనిదని భద్రాచలం పంచాయతీ ప్రత్యేకాధికారి, ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పారిశుధ్య కార్మికులతో ప్రతిజ్ఞ చే యించారు. ఆయన మాట్లాడుతూ.. భద్రాచలంలో ప్రతి ఏటా గోదావరి నిమజ్జనం, ముక్కోటి, శ్రీరామ నవమి, బ్రహ్మోత్సవాలు తదితర కార్యక్రమాల్లో పారిశుధ్యం విషయంలో భక్తులకు ఇబ్బందులు కలగనీయకుండా చూస్తున్న కార్మికులు అభినందనీయులని అన్నారు. సఫాయి వర్కర్లకు సేఫ్టీ మెటీరియల్, కాస్మాటిక్ కిట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి డేవిడ్‌రాజ్, పంచాయతీ ఈవో శ్రీనివాస్, ఐటీసీ వావ్ సంస్థ కో-ఆర్డినేటర్ రమ్య, ఫీల్డ్ కో-ఆర్డినేటర్లు సౌజన్య, రాజేశ్వరి పాల్గొన్నారు.

'స్వచ్ఛత'లో యువత భాగస్వామ్యం కావాలి

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 27 : స్వచ్ఛత కార్యక్రమంలో యువకులు భాగస్వాములు కావాలని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి విద్యార్థులను కోరారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. యువత పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొంటే ప్రజల్లో మార్పు తీసుకురావొచ్చని, ప్లాస్టిక్‌తో ఎకో బ్రిక్స్ తయారు చేయాలని సూచించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీవో నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఏపీవో రంగా, పంచాయతీ కార్యదర్శులు కృష్ణవేణి, రాంబాబు, కళాశాల సిబ్బంది గోపాలకృష్ణ, లక్ష్మీనారాయణ, రవీంద్రబాబు, సుధాకర్ అంజనాదేవి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

అశ్వారావుపేట, సెప్టెంబర్ 27: వ్యవసాయ కళాశాలలో, ఉద్యాన పరిశోధన కేంద్రంలో పని చేస్తున్న టైం స్కేల్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక హెచ్ఆర్ఎస్‌లో శుక్రవారం కార్మికులు, ఉద్యోగుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు సలార్, శ్రీనివాసరావు, సత్యనారాయణ, రమణ, గంగ, నిరోషా, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

'ప్రశస్త్'పై ఉపాధ్యాయులకు శిక్షణ

అన్నపురెడ్డిపల్లి/అ